




# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

గురువారం 6-11-2025 పేజీలు : 6


## కాళేశ్వరంలో

# కార్తీక శోభ...

**- త్రివేణి సంఘమంలో కార్తీక స్నానాలు -ఆలయంలో ప్రత్యేక పూజలు**



కాళేశ్వరం. నవంబర్ 5, ప్రజాజ్యోతిః

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి ఆలయం కార్తీక పౌర్ణమిసందర్భంగా భక్తులతోకళకళలాడింది. బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని తెలంగాణా లోని వరంగల్, హైదరాబాద్. పరకాల, జనగామ, సిద్దిపేట, గోదావరిఖని, చెన్నూర్, పట్టణాల తో పాటు మహారాష్ట్ర, చత్తీస్గఢ్ ప్రాంతాల నుండి ఉదయం నుండే భక్తులు కాళేశ్వరానికి భారీగా తరలివచ్చారు.

6 లో..

# నెక్కొండ కల నెరవేరేనా..

**మున్సిపాలిటీకి మార్గం సుగమమా!**




నెక్కొండ, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):

నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ప్రజల చిరకాల స్వప్నం ు "మున్సిపాలిటీ" హెూదా ు ఇప్పుడు నెరవేరే అవకాశం కనిపిస్తోంది. నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన అతిపెద్ద గ్రామపంచాయతీగా నిలిచిన నెక్కొండ, మున్సిపాలిటీగా మారేందుకు అర్హత కలిగి ఉందని అధికారులు కూడా గతంలో అభిప్రాయపడ్డారు.

3 లో..

# నేడే ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ గొప్ప ప్రారంభం..

హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 5 (ప్రజా జ్యోతి) :

ప్రముఖ వస్త్ర వ్యాపార సంస్థ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను చారిత్రక నగరం అయిన వరంగల్ లో నెలకొల్పారు.వరంగల్ స్టేషన్ రోడ్ లోని సునిల్ థియేటర్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేసిన ఈ ఆర్ఎస్ బ్రదర్స్ షాపింగ్ మాల్ ను గురువారం ప్రముఖ సినీ నటీ కుమారి శ్రీలీల ప్రారంభించనున్నట్లు షాపింగ్ మాల్ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కానున్నట్లు వారు తెలిపారు.




## నేటి నుండి జాకారం గురుకులంలో

# జోనల్ లెవెల్ క్రీడల పోటీలు

- ప్రారంభోత్సవానికి హాజరు కానున్న మంత్రులు
- క్రీడాకారులకు సకల వసతుల ఏర్పాట్లు
- ములుగు డిసిఒ వెంకటేశ్వర్లు

5 లో..

## తాగిన మైకంలో వ్యక్తి ఆత్మహత్య

**వెంకటాపురం,నవంబర్ 5 (ప్రజాజ్యోతి) :**
మద్యానికి బానిసై తాగిన మైకంలో వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో చోటు చేసుకుంది.స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు బుధవారం మీడియాకు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.వెంకటాపురం మండలంలోని రామచంద్రపురం గ్రామానికి చెందిన పర్షిక రాజు (38)అను వ్యక్తి గత రెండు సంవత్సరాల నుండి మధ్యానికి అలవాటు పడి,ఏ పని చేయకుండా నిత్యం మద్యం సేవిస్తూ తన భార్యను మద్యం తాగడానికి డబ్బులు కావాలని ఇబ్బంది పెడుతుండేవాడు.ఈ క్రమంలో మంగళవారం ఉదయం 9 గంటల సమయంలో మృతుడు మద్యం సేవించి ఇంటికి వచ్చి తన భార్య వెంకటలక్ష్మిని ఇంకా మద్యం తాగడానికి డబ్బులు అడగగా ఆమె అతనికి మద్యం తాగ వద్దని చెప్పి డబ్బులు ఇవ్వకపోవడం వలన అతను తాగిన మైకంలో మనస్థాపం చెంది ఇంట్లో ఎవరు లేని సమయంలో ఇంటి పైకప్పు రేకులకు ఉన్న ఇనుప గొట్టానికి చున్నీతో ఉరివేసుకొని చనిపోయాడని,అతని భార్య పర్షిక వెంకటలక్ష్మి పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని తెలిపారు.

## దేదీప్యమానంగా రామప్పలో కార్తీక పౌర్ణమి శోభ

**- కార్తీక దీపాలతో నిండిన దేవాలయ ప్రాంగణం**





**వెంకటాపూర్ నవంబర్ 05 (ప్రజాజ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల ప్రముఖ శైవ క్షేత్రం రామప్ప దేవాలయానికికార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం వేలాదిగా భక్తులు తరలి వచ్చారు.ఉదయం ఐదు గంటల నుండే దేవాలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించి మొక్కులు తీర్చుకున్నారు.పూజారులు హరీష్ శర్మ,ఉమాశంకర్ లు శ్రీ రామలింగేశ్వర స్వామికి వేదమంత్రాలతో అభిషేకములు అర్చనలు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు కనువిందు చేశారు. శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తులు శివనామ స్మరణలతో దేవాలయం మారు మ్రోగింది. శ్రీ రామలింగేశ్వర స్వామి వారికి భక్తులు తీసుకువచ్చిన పంచామృతములతో పూలు పండ్లు వివిధ రకాలైన పూజా ద్రవ్యములతో పూజలు చేసి పూజారులు శివలింగాన్ని కనువిందు చేసేలా అలంకరించారు.దేదీప్యమానంగా వెలుగొందిన శ్రీ రామలింగేశ్వరస్వామినితనివి తీరా చూసిన భక్తులు పులకరించిపోయారు.

## టిజిఆర్ఎస్ గురుకుల విద్యార్థినులకు ట్రంకు పెట్టెల పంపిణీ

**కొడకండ్ల నవంబర్ 05 (ప్రజాజ్యోతి) :**
కొడకండ్ల మండల కేంద్రంలోని టిజిఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో చదువుకుంటున్న విద్యార్థినులకు బుధవారం మహాత్మా హెల్పింగ్ హ్యాండ్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, జెయన్ టియు (హైదరాబాద్) వారి సహకారంతో ట్రంక్ పెట్టెలను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్ కుమార్ మాట్లాడుతూ గంటా రవీందర్ గతంలో పాఠశాలకు మైక్ సెట్, పిల్లల తల్లిదండ్రులు కూర్చోవడానికి సిమెంట్ బల్లలు అందించిన సహకారం మర్చిపోలేమని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థినులు గంటా రవీందర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.




# దేదీప్యమానంగా దేవాలయాల్లో కార్తీక పౌర్ణమి శోభ

**- కార్తీక దీపాలతో నిండిన ఆలయాల ప్రాంగణం**

**ఖానాపూర్ నవంబర్ 05 (ప్రజాజ్యోతి):**
ఖానాపూర్ మండలంలోని బుధరావుపేట, ధర్మారావుపేట, కొత్తూర్, ఖానాపూర్, మంగళ వారి పేట, అశోక్ నగర్ గ్రామాలలో గల ప్రముఖ ఆలయాల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం భక్తులు తరలి వచ్చారు. మండల వ్యాప్తంగా ఆలయాలలో కార్తీక పౌర్ణమి శోభ సంతరించుకుంది. ప్రాతః కాలం నుంచి దేవాలయాల ప్రాంగణంలో శివ భక్తులు దీపాలు వెలిగించి తమ జీవితాల్లో వెలుగులు నింపాలని మహా దేవదేవుడిని వేడుకున్నారు. బుధరావుపేట భూనీల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కమిటీ బాధ్యులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, వెంకటనారాయణ, గిరగాని నరసయ్య, కక్ర పిచ్చిరెడ్డి, చెడిపాక ఉపేందర్,మల్యాల మధుకర్ ఆధ్వర్యంలో అర్చకుడు వేణు కుమార్, శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి వేదమంత్రాలతో అభిషేకములు, అర్చనలు, ప్రత్యేక పూజలు చేసి భక్తులకు కనువిందు చేశారు. శంభో శంకర హర హర మహాదేవ అంటూ భక్తుల శివనామ స్మరణలతో దేవాలయం మారు మ్రోగింది. స్వామి వారికి భక్తులు తీసుకువచ్చిన



పంచామృతములతో పూలు పండ్లు వివిధ రకాలైన పూజా ద్రవ్యములతో పూజలు చేసి దేవతామూర్తులను కనువిందు చేసేలా అలంకరించారు.దేదీప్యమానంగా వెలుగొందిన శ్రీ వెంకటేశ్వర స్వామిని తనివి తీరా చూసిన భక్తులు పులకరించిపోయారు.

# ధ్వంసమైన రోడ్లకు రహదారి పునర్నిర్మాణానికి శంకుస్థాపన


**ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి**

**పాలకుర్తి నవంబర్ 05/ ప్రజా జ్యోతి/**
ఇటీవల భారీ వర్షాలతో వివిధ గ్రామాలలో రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయని వాల్మీడి, ముత్తారం గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహదారి గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా అస్తవ్యస్తమయ్యాయి. రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించలేక ఇబ్బందులు, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లడం ఇబ్బంది పడుతున్నారని పరిస్థితిని గమనించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వెంటనే స్పందించి మంగళవారం రహదారి మరమ్మత్తులకు అవసరమైన నిధులు సమకూర్చ మూడు కోట్ల రూపాయల వ్యయంతో కొత్త రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశరు. అనంతరం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ గ్రామాల మధ్య రహదారులు ప్రజల జీవన ధార రహదారి ద్వారా వాల్మీడి, ముత్తారం, పరిసర గ్రామాల ప్రజలు రోజువారీ రాకపోకలు సాగిస్తారు. వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న రోడ్లను నాణ్యమైన పదార్థాలతో మళ్లీ నిర్మించడానికి ప్రభుత్వం నుంచి మూడు కోట్ల నిధులను కేటాయించమని ప్రజలకు ఇబ్బంది లేకుండా పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులు పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి



సమస్యలు వచ్చిన వచ్చిన వాటి పరిష్కారానికి నేను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...... గ్రామస్తులు ఎమ్మెల్యే గారి వెంట స్పందనకు సంతోషం వ్యక్తం చేస్తూ వర్షాల వల్ల నెలలుగా రోడ్లు పాడైపోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇప్పుడు మా సమస్యను గుర్తించి తక్షణ చర్యలు తీసుకున్న యశస్విని రెడ్డి గారికి కృతజ్ఞతలు, అని తెలిపారు.

# శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్సార్



**రేగొండ ప్రజాజ్యోతి నవంబరు 5:**
భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారులోని శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి వారిని ఎమ్మెల్యే గండ్ర సత్తన్న దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.జాతరకు వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు శాలువాలు కప్పి స్వాగతం పలికారు. మెట్ల మార్గం ద్వారా ఎమ్మెల్యే వెళ్తూ, భక్తులతో మాట్లాడారు. పలువురు భక్తులు ఎమ్మెల్యే తో సెల్ఫీలు దిగారు. మొక్కులు చెల్లించుకున్న అనంతరం ఎమ్మెల్యే గుట్ట కింద ఏర్పాటు చేసిన వేదికపై ఎమ్మెల్యే భక్తులనుద్దేశించి మీడియాతో మాట్లాడారు. శ్రీ బుగులోని వేంకటేశ్వర స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరికీ సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని కోరుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం జాతరకు రూ.7 కోట్లు నిధులు కేటాయించిందని, ఆ నిధులతో వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**జగ్గయ్యపేటలో ఏనుగు రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే..**కొత్తపల్లిగోరి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ ఒడ్డాల తిరుపతికి చెందిన ఏనుగు రథం వద్ద ఎమ్మెల్యే టెంకాయ కొట్టి రథాన్ని జాతరకు ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేసి టెంకాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఉన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**నల్లబెల్లి/నవంబర్ 5 (ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం అశేష భక్తజన సందోహంలో విశేష భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుండి ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. ఆలయ ప్రధాన పూజారి పెండోట మురళీమోహన్ చారి, పూజారి రాంప్రసాద్ ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేక, అలంకార, అర్చన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఉసిరి దీపాలతో స్వామివారికి దీపారాధన నిర్వహించారు. సాయంత్రం 6.30 గంటలకు ఆకాశదీప దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులు ఈ పవిత్ర సమయంలో ఆకాశదీప దర్శనం చేసుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఈ




కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గండె శ్రీనివాస్ గుప్తా, ధర్మకర్త తాటిపెల్లి రవీందర్. పురాం బద్రీనాథ్, మార్తా మార్కండేయ. పాండవుల రాంబాబు, మిట్టగడుపుల సాక్షి సాంబయ్య, ముత్యాల కుమారస్వామి, ఉడత వీరన్న తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# నెక్కొండ కల నెరవేరేనా..

### మున్సిపాలిటీకి మార్గం సుగమమా!

**నెక్కొండ, నవంబర్ 5 (ప్రజా జ్యోతి):**
నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ ప్రజల చిరకాల స్వప్నం ౹ "మున్సిపాలిటీ" హోదా ౹ ఇప్పుడు నెరవేరే అవకాశం కనిపిస్తోంది. నర్సంపేట నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన అతిపెద్ద గ్రామపంచాయతీగా నిలిచిన నెక్కొండ, మున్సిపాలిటీగా మారేందుకు అర్హత కలిగి ఉందని అధికారులు కూడా గతంలో అభిప్రాయపడ్డారు.కేవలం జనాభా పరంగానే కాకుండా, నియోజకవర్గంలో ఏకైక రైల్వే స్టేషన్ నెక్కొండలో ఉండడం దీని ప్రాధాన్యతను మరింత పెంచుతోంది. గతంలో విలీనం చేయాల్సిన గ్రామాలపై గ్రామసభలు నిర్వహించి ప్రజాభిప్రాయాలు సేకరించగా, అన్ని గ్రామాలు ఏకగ్రీవంగా మున్సిపాలిటీకి మద్దతు తెలిపాయి. అయినప్పటికీ, ఆ సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు స్థానిక ఎమ్మెల్యే మాధవరెడ్డి మధ్య సఖ్యత లేకపోవడం వల్ల ఈ ముఖ్యమైన ప్రక్రియఆగిపోయిందని ప్రజలుబలంగానమ్ముతున్నారు.కేసముద్రం, ములుగు వంటి ప్రాంతాలు మున్సిపాలిటీలుగా మారినప్పుడు, అన్ని అర్హతలు ఉన్న నెక్కొండ మాత్రం వెనుకబడిందనే ఆవేదన అప్పట్లో ప్రజల్లో వినిపించిందీ.ఎం-ఎమ్మెల్యే సఖ్యతతో కొత్త ఆశలుఇప్పుడు పరిస్థితులు మారాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మాధవరెడ్డి మధ్య ఏర్పడిన సన్నిహిత సంబంధాల నేపథ్యంలో నెక్కొండ ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. గతంలో ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన మున్సిపాలిటీ ప్రక్రియ మళ్లీ పట్టాలెక్కుతుందనే నమ్మకం పెరుగుతోంది.మున్సిపాలిటీ హోదా దక్కితే నెక్కొండకు లభించే ప్రధాన ప్రయోజనాలు మౌలిక వసతుల అభివృద్ధి పట్టణ ప్రణాళిక ద్వారా రహదారులు,




అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీరు, విద్యుత్ సరఫరా వంటి వసతులు మెరుగైన ప్రమాణాలతో ఏర్పడతాయి.**నిధుల లభ్యత:**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మున్సిపల్ అభివృద్ధి పథకాల ద్వారా ప్రత్యేక నిధులు లభిస్తాయి. పట్టణ ప్రాంతాలకు వర్తించే పథకాలు నెక్కొండకూ అందుబాటులోకి వస్తాయి. **ఉపాధి అవకాశాలు:**పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో పెట్టుబడులు పెరగడం ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి. **మెరుగైన పాలన:**పౌర సేవలు సులభతరం అవుతాయి. పాలన పారదర్శకంగా, జవాబుదారీగా మారుతుంది.ప్రజల ఆకాంక్ష మేరకు, ప్రస్తుతం ఏర్పడిన అనుకూల వాతావరణం నెక్కొండ అభివృద్ధికి కొత్త దారులు తీసుకురావాలని ప్రజలు ఆశిస్తున్నారు. "ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే సంయుక్తంగా కృషి చేసి మున్సిపాలిటీ ఏర్పాటుకు అవసరమైన ఉత్తర్వులు జారీ చేయాలి" అని నెక్కొండ ప్రజలు కోరుతున్నారు. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఈ నిర్ణయం ప్రజలకు మాత్రమే కాక ప్రభుత్వానికీ కీలకమైన ప్రజానుకూల చర్యగా నిలుస్తుంది.

# తుఫాన్ బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

### 450 కుటుంబాలకు వ్యక్తిగతంగా సహాయం అందించిన కార్పొరేటర్ గందె కల్పన నవీన్

**వరంగల్ సిటీ, నవంబర్ 05 (ప్రజాజ్యోతి):**
మొంథా తుఫాను బాధితులకు గ్రేటర్ వరంగల్ 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ అండగా నిలిచారు. డివిజన్ లోని వరద ముంపు ప్రాంతాలయిన సంతోషి మాత కాలనీ 1 మరియు 2 లో ఉన్న 450 కుటుంబాలకు 16 రకాల నిత్యవసర సరుకులు బుధవారం మార్వాడీ సమాజ్ లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ విచ్చేసి తన చేతుల బాధితులకు అందజేశారు. ఇట్టి సందర్భంగా కార్పొరేటర్ గందె కల్పన నవీన్ డివిజన్లోని ప్రధాన సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లగా వారు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.అలాగే వరదలు వచ్చినప్పుడు మార్వాడీ సమాజ్ వారు బాధితులకు ఆశ్రయం కల్పిస్తున్నందుకు



ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి రాజేష్, శంకర్ సింగ్, చకిలం సతీష్, బగల్ కళ్యాణ్, నరసింహారెడ్డి, కనకాచారి, బోయిని రవి, పొకల రాము తదితరులు పాల్గొన్నారు.

# కాలగర్భంలోకలిసిపోతున్న కాకతీయుల వారసత్వం

### సంరక్షణ లేక నశిస్తున్న పురాతన శివాలయం

### కాపాడాలని ఈ గ్రామస్తుల వేడుకలు

**నల్లబెల్లి /నవంబర్ 5( ప్రజా జ్యోతి ):**మన భారతదేశం అజరామరమైన సాంస్కృతిక సంపదకు నిలయంగా నిలిచింది. ప్రతి రాయి, ప్రతి ఆలయం, ప్రతి శిల్పం మన పూర్వీకుల ప్రతిభను, ఆధ్యాత్మికతను ప్రతిబింబిస్తాయి. కానీ విచారకరమైన విషయం ఏమిటంటే ఈ అమూల్యమైన వారసత్వం మన కళ్ల ముందే నశించిపోతుంది. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం పాత గోవిందపురంలో ఉన్న కాకతీయుల కాలం నాటి శివలింగం, నందీశ్వరుల పురాతన విగ్రహాల పరిస్థితి చెప్పుకోదగినది. కాలం చెల్లిన ఈ దేవాలయాలు ఇప్పుడు నిర్లక్ష్యానికి గురవుతూ, ఎండలకు ఎండుతూ, వానలకు తడుస్తూ, ఆలనపాలన లేకుండా ఉన్నాయి. ఒకప్పుడు ఆధ్యాత్మిక కేంద్రమైన ఈ స్థలాలు ఇప్పుడు నిర్జనంగా మారిపోయాయి.కార్తీక మాసంలో దేవాలయాలు దీపాలంకరణలతో, అర్చనలతో కళకళలాడుతున్న వేళలో ఈ పురాతన విగ్రహాలు మాత్రం నిర్లక్ష్యపు చీకట్లో మునిగిపోయాయి. ఇది కేవలం ఒక గ్రామ సమస్య కాదు మన సాంస్కృతిక చైతన్యానికి సంబంధించిన ప్రశ్న.ప్రభుత్వం, పురావస్తు శాఖ, స్థానిక సంస్థలు, అలాగే గ్రామస్థులు కలిసి ఈ విధమైన పురాతన దేవాలయాలను సంరక్షించాలి. శిల్పాల పునరుద్ధరణ, పరిసరాల శుభ్రత, రక్షణ గోడలు, సమాచారం ఫలకాలు ఏర్పాటు చేయడం ద్వారా ఈ కట్టడాలను మన వారసత్వంలో నిలుపుకోవచ్చు.మన పూర్వీకులు మనకు ఈ సంపదను ఆధ్యాత్మిక చిహ్నంగా, సాంస్కృతిక గుర్తింపుగా అందించారు. మన బాధ్యత వాటిని కాపాడుకోవడం. రేపటి తరాలకు మన చరిత్ర, మన కళ, మన భక్తి చిహ్నాలను చూపగలిగితేనే మనం నిజమైన వారసులమవుతాం. ఇప్పటికైనా అలనాపాలనాలేని విగ్రహాలను ఆలయాలను ప్రభుత్వం పట్టించుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



విగ్రహాల ప్రాంగణంలో ఉన్న ఉప విగ్రహాలు

# మొంథా తుఫాన్ తో ప్రభుత్వం నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిజెపి రాష్ట్ర నాయకులు లేగా రామ్మోహన్ రెడ్డి

**పాలకుర్తి నవంబర్ 05/ ప్రజా జ్యోతి /** మొంథా తుఫాన్ తో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని, అధికారులు పర్యటించి రైతులను ఆదుకోవాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి కోరారు.మండల కేంద్రము లోని సోమేశ్వర ఫంక్షన్ హాల్ లో బీజేపీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్ సభాధ్యక్షతన సమావేశం నిర్వహించడంజరిగింది. ఈసమావేశంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావం తో నియోజకవర్గ వ్యాప్తంగా రైతాంగాన్ని నిండా ముంచిందిని, ఆరుగాలం కష్టించి రాత్రనక పగలనక పండించిన పంట తీరా చేతికొచ్చే సమయానికి అకాల వర్షాలు రైతులను దారుణంగా దెబ్బ తీశాయని,మొంథా తుఫాన్ వల్ల రైతులు అన్ని విధాలా తీవ్రంగా నష్టపోయారని రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు యాభై వేల రూ నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతాంగం ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే యశశ్విని రెడ్డి జూబ్లీ హిల్స్ ఎన్నికల్లో బిజీబిజీగా ఉండ ని ,మొంథా తుఫాను తో రైతుల నష్టాన్ని బీజేపీ రాష్ట్ర నాయకత్వం, కేంద్ర మంత్రి వర్యులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ సహాయం తో ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జాతీయ విపత్తుగా భావించి రైతులకు నష్టపరిహారం చెల్లించే విధంగా సహాయ సహకారాలు అందిస్తా మని తెలిపారు.చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్ నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేసి రైతులకు అందుబాటులో తీసుకురావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో , జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి దుంపల సంపత్, ఎస్టీ మోర్చా నియోజకవర్గ కన్వీనర్ ధరావత్ శ్రీనివాస్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు లకావత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ దినోత్సవం పై ప్రచారం



**వరంగల్ సిటీ, నవంబర్ 05(ప్రజాజ్యోతి):**
భారత ప్రభుత్వ ప్రధాని నరేంద్ర మోడీ, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్ మరియు దేవీలాల్ నాయక్ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 'అమ్మ పేరు మీద ఒక మొక్క నాటాలి' అనే కార్యక్రమాన్ని పోలేపాక సందీప్ కళారంజని కళాబృందం ద్వారా వరంగల్ బస్ స్టాండ్ మరియు శంభునిపేట లేబర్ అడ్డాలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, చెట్లను పెంచడంపై పాటలు నాటికలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక రిషి నందు ట్రస్ట్ వ్యవస్థాపకులు ట్రస్ట్ కొల్లూరు కొల్లూరీ యోగానంద్ పాల్గొని చెట్ల వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరిస్తూ ఇంటి చుట్టూ ఆవరణలో పండ్ల, నీడ చెట్లు, ఆయుర్వేద చెట్లు పశుగ్రాసం కొరకు చెట్లు, నేలకోత ఆపు చెట్లు ఇలా ఇంటి చుట్టూ చెట్లు ఉంటే ఒంటికి ఎంతో మంచిది అని, చెట్ల వల్ల సర్వ రోగాలు పోతాయని వివరించారు. కార్యక్రమంలో కళా బృందం సభ్యులు పోలేపాక సందీప్, కరుణాకర్, రమ, లక్ష్మణ్, పీ సరిత మరియు సుమారు 500 మంది యువకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఖో ఖో క్రీడాకారిణిలకు ట్రాక్ సూట్ల అందజేత



**వరంగల్ సిటీ, నవంబర్ 05(ప్రజాజ్యోతి):**
రంగశాయిపేట టీచర్స్ వెల్ఫేర్ సొసైటీ (ఆర్.టీ.డబ్ల్యు.ఎస్) ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లాలో జరగబోయే 58వ రాష్ట్ర స్థాయి ఖో ఖో పోటీలలో పాల్గొనబోయే ఉమ్మడి వరంగల్ జిల్లా క్రీడాకారిణిలకు ట్రాక్ సూట్లను అందజేయడం జరిగింది. బుధవారం నగరంలోని రంగశాయిపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆర్.టీ.డబ్ల్యు.ఎస్ సంఘ అధ్యక్షులు దామెరకొండ సదానందం మాట్లాడుతూ విద్యార్థినులు చదువే కాకుండా క్రీడల్లో కూడా బాగా రాణించాలని అన్నారు. క్రికెట్ లో ప్రపంచకప్ సాధించి మహిళలు తలుచుకుంటే సాధించలేనిది ఏది లేదని నిరూపించారు. ఆ స్ఫూర్తితో మీరు కూడా రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో రాణించాలని ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టాలని కోరారు. సంఘ ప్రధాన కార్యదర్శి జెడల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థినులు అన్ని క్రీడా రంగాల్లో రాణించాలని రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలలో ఆడే విద్యార్థినిలకు ప్రత్యేక స్పోర్ట్స్ కోటలో మంచి ఉద్యోగాలు లభిస్తాయని ఆ రకంగా మీరు ముందుకు సాగాలన్నారు. అలాగే ప్రస్తుత ప్రభుత్వం కూడా క్రీడలను ప్రోత్సహిస్తూ క్రీడల పట్ల చాలా ఎక్కువ మొత్తంలో ఖర్చు చేస్తుంది మరియు క్రీడాకారులకు వెన్నుదన్నుగా నిలుస్తుంది, కాబట్టి మీరు రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి పోటీల్లో మన జిల్లాను మొదటి స్థానం ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు జక్కం దామోదర్, బొలిశెట్టి కమలాకర్, ఆరేల్లి శ్రీనివాస్, చిమ్మని పెద్దిరాజు, వల్లాజీ నర్సింహ స్వామి, బండ గౌరీశంకర్, పాక శ్రీనివాస్, మానుపాటి వెంకటేశ్వర్లు మరియు జిల్లాస్థాయి క్రీడాకారిణిలకు క్యాంప్ ఇంచార్జీ పీడీ గోగు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**వరంగల్ సిటీ, నవంబర్ 05(ప్రజాజ్యోతి):**
కార్తీక పౌర్ణమి పురస్కరించుకుని బుధవారం నగరంలోని రంగశాయిపేట పరిధిలోని శ్రీ కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం (హనుమాన్ టెంపుల్) లో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు వానమామలై కృష్ణమాచారి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన స్వామి వారి మండపంలో సత్యనారాయణ స్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి, వివిధ రకాల పూలు, తోరణాలతో ప్రత్యేక అలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో సత్యనారాయణ వ్రతం చేశారు. కార్తీక పౌర్ణమి రోజున సత్యనారాయణ వ్రతం ఆచరించడం వలన సర్వశుభాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని కోరిన కోరికలు నెరవేరుతాయని పండితులు చెబుతారు. ఈ నేపథ్యంలో భక్తులు ఉదయాన్నే ఆలయానికి చేరుకున్నారు. భక్తులు తమ ఇళ్ల నుండి పూజా ద్రవ్యాలను తెచ్చుకొని, అత్యంత భక్తిశ్రద్ధలతో వ్రతాన్ని ఆచరించారు. ఈ సామూహిక వ్రతంలో దంపతులు తమ కుటుంబ సభ్యులతో సహా వేదికపై ఆసీనులై, పవిత్రమైన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. పారాయణం, కథా శ్రవణం, మంగళ హారతులతో ఆలయ ప్రాంగణం దైవ నామస్మరణతో మార్మోగింది. పూజ అనంతరం భక్తులందరూ స్వామివారికి పండ్లు పాయసం నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్టు చైర్మన్ బోలుగొడ్డు సారయ్య, స్థానికులు గరిగే నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానంలో పాల్గొన్న వరంగల్ డీఐఈఓ

### కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక అన్నప్రసాద వితరణ



**వరంగల్ సిటీ, నవంబర్05 (ప్రజాజ్యోతి):**
కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ వెంగమాంబ సేవాసమితి ఆధ్వర్యంలో గత ఏడు నెలలుగా ప్రతీ పౌర్ణమి రోజు జరుగుతున్న అన్నదానంలో వరంగల్ జిల్లా మాధ్యమిక విద్యాధికారి (డీఐఈఓ) డాక్టర్ జి.శ్రీధర్ సుమన్ పాల్గొని అన్నప్రసాద సేవ ప్రారంభించారు. శ్రీ వెంగమాంబ సేవా సమితి చైర్మన్, నిర్వాహకులు దివ్వెల పూర్ణచందర్ నేతృత్వంలో వరంగల్ స్టేషన్ రోడ్డులోని ఆకారపు కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో ప్రతీ నెల పౌర్ణమి వేళలో 400 మందికి అన్నప్రసాద వితరణ జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డీఐఈఓ శ్రీధర్ సుమన్ పలువురికి అన్నప్రసాదాన్ని వడ్డించి, పేదల కోసం పని చేస్తున్న వెంగమాంబ సేవాసమితి కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు దివ్వెల పూర్ణచందర్, ఆలయ ప్రధానార్చకులు లంకా శివకుమార్ శర్మ, సభ్యులు యాద శ్రీనివాస్, కాసం మల్లికార్జున్, గుండా సురేష్, మధు, రవి, అరుణ్, సాగర్, లిక్కి వెంకన్న, రామేశ్వర్ రావు, బుచ్చన్న, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ నర్సింహులు ఉద్యమ స్ఫూర్తిని కొనసాగించాలి

### – సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా




**పాలకుర్తి, నవంబర్ 04/ ప్రజా జ్యోతి /**
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు కామ్రేడ్ నల్ల నరసింహులు మహోన్నత పోరాటానికి నాయకత్వం వహించిన గొప్ప నాయకుడని సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా అన్నారు.బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపం లో నల్ల నరసింహులు వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంత రం రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, జిల్లా కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం. సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నల్ల నర్సింహులు గొప్ప పాత్ర నిర్వహించారని, ఆ పోరాటానికి ఈ ప్రాంతంలో నాయకత్వం వహించాడని వారి సేవలను నేటి తరం గుర్తించాలని తెలిపారు. దోపిడీకి గురవుతున్న ప్రజలను సమీకరించి దళాలను నిర్మాణం చేసి, మిలటరీ సైన్యాలను పోలీసు బలగాలను, భూస్వామ్య శక్తులను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. నల్ల నర సింహులు ధైర్యసహసా లతో ఉద్యమాన్ని నిర్మించి శత్రు వులకు సింహ స్వప్నంగా మారారని అన్నారు. విస్నూరు దేశ్ముఖ్ రాపాక రామచంద్రా రెడ్డి, తల్లి జానమ్మ దొరసాని ఆగడాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం కల్పించి పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు.ఆంధ్ర మహాసభ అందించిన చైతన్యంతో కమ్యూనిస్టు పార్టీ సారథ్యంలో ఆనాడు యువకుడిగా ఉన్న నరసింహులు పోరాటాలను ఉధృతం చేశాడని,ఎర్రమ రెడ్డి మోహన్ రెడ్డి లను చంపించే కుట్రలకు భూస్వామ్య శక్తులు పాల్పడ్డాయని, గ్రామంలో జరిగిన నిరసన ప్రదర్శనలో దొడ్డి కొమరయ్య వీరమరణం పొందారని అన్నారు.గెరిల్లా పోరాటంలో అరెస్టు కాబడిన నరసింహులు జైలు జీవితం అనుభవించాడని, పోలీసు ఉన్నతాధికారులచే టైగర్ ఆఫ్ ది తెలంగాణ అని పిలిపించు కున్నారని ఉన్నారు.పోరాట విరమణ అనంతరం వారి కుటుంబం ప్రజలతో మమేకమై ఉందని, ప్రజలు ఆదరించార ని.ఆనాటి పోరాటంలో లేని మతతత్వ శక్తులు తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తు న్నారని, ఈ ప్రాంత సమస్యల పరిష్కారం కోసం సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పోరాడు తుందని అన్నారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత, జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి మల్లయ్య, మండల కార్యదర్శి కొనకటి కళింగరాజు, మండల నాయకులు గ్యార రాజు, తూర్పాటి సారయ్య, గాయాల బాబు, నర్సయ్య, కోతి సుధాకర్, రవి వర్మ, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారావుపేటలో ఘనంగా కార్తీక పౌర్ణమి దీపోత్సవం

**కిక్కిరిసిన శివాలయం పోటెత్తిన భక్త జనం**



**చెన్నారావుపేట నవంబర్ 5 ( ప్రజా జ్యోతి):**చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక శివాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా, కూస సుదర్శన్ సరిత దంపతులు, దీపాల కాంతుల శివనామస్మరణతో దీపోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఈ ఏడాది కార్తిక పౌర్ణమి నవంబర్ 5వ తేదీ చాలా విచిష్టమైన రోజు కాబట్టి ప్రజలు భక్తిశ్రద్ధలతో ఆచారాలు పాటించి,365 వోత్తులతో దీపారాధన చేస్తే మంచిదని అన్నారు. ఆ బోళశంకరుడైన ఆ పరమ శివపార్వతుల ఆశీస్సులు ప్రజలందరికీ సకల సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నల్ల నర్సింహులు ఆశయాల సాధనకు యువత రాజకీయాల్లోకి రావాలి

**సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు చింత కింది కుమారస్వామి**

**నల్లబెల్లి/ నవంబర్ 5 (ప్రజా జ్యోతి):**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన మహానాయకుడు నల్ల నర్సింహులు స్ఫూర్తితో నేటి యువతరం నీతివంతమైన రాజకీయాల కోసం ముందుకు రావాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు చింతకింది కుమారస్వామి పిలుపునిచ్చారు. బుధవారం నల్ల నర్సింహులు 32వ వర్ధంతి సందర్భంగా నల్లబెల్లి మండలకేంద్రం లోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో జరిగిన. కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా కుమారస్వామి మాట్లాడుతూ భూస్వామ్య వ్యవస్థలో ఉన్న వెట్టి చాకిరీ, అణచివేత, దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి నల్ల నర్సింహులు నాయకత్వం వహించి పేదలను సమీకరించి భూస్వామ్య గుండాలతో పాటు నిజాం రజాకారులకు ధీటుగా పోరాడారని తెలిపారు. ఆ పోరాటం ద్వారా భూస్వాముల దగ్గర ఉన్న సుమారు 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచడం, నాలుగువేల గ్రామాలను విముక్తి చేయడం వంటి చారిత్రాత్మక విజయాలు సాధించబడ్డాయని ఆయన గుర్తుచేశారు. నల్ల నర్సింహులు ఆశయాలు ఇంకా పూర్తిగా నెరవేరలేదని ఆయన పేర్కొన్నారు. రూపం మారినా, పాలకుల స్వభావం మారలేదని నేటికీ పేదలు, బహుజనులు పరోక్షంగా దోపిడికి గురవుతున్నారని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో బహుజన వర్గాలకు అవకాశాలు ఇవ్వకుండా అగ్రకుల కార్పొరేట్ పాలకులు కుట్రలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఉచిత విద్య, వైద్యం, ఉపాధి హక్కులు బహుజనులకు అందించేందుకు ఉద్యమం చేయడానికి యువత ముందుకు రావాలని కుమారస్వామి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోల లింగయ్య, బొద్దుల నరసయ్య, ముస్తఫా, జక్కుల నర్సింహస్వామి, రవి బాబు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# నేటి నుండి జాకారం గురుకులంలో జోనల్ లెవెల్ క్రీడల పోటీలు

**- ప్రారంభోత్సవానికి హాజరు కానున్న మంత్రులు- క్రీడాకారులకు సకల వసతుల ఏర్పాట్లు**

**- ములుగు డిసిఒ వెంకటేశ్వర్లు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా ములుగు మండలం జాకారం సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో 11వ జోనల్ లెవెల్ మీట్ క్రీడలు గురువారం ప్రారంభం కానున్నట్లు ములుగు డిసిఒ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం జాకారం గురుకులంలో ప్రిన్సిపాల్ విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా సంస్థల కార్యదర్శి కృష్ణ ఆదిత్య 2025 – 2026 సంవత్సరానికి గాను జోనల్ క్రీడలకు ఆదేశాలు జారీ చేయగా కాళేశ్వరం జోన్ జిల్లాల నుండి మొత్తం 11 విద్యా సంస్థలు తరుపున 85 మంది చొప్పున అండర్ 14 అండర్ 17 అండర్ 19 మొత్తం దాదాపుగా 935 మంది విద్యార్థులు వరుసగామూడురోజులు క్రీడలుఆడనున్నారని తెలిపారు. సెక్రటరీ ఆదేశాల ప్రకారం అన్ని ఏర్పాట్లు, వసతులు కల్పించడం జరిగిందని అన్నారు. అన్ని రకాల క్రీడలకు కావలసిన క్రీడా స్థలం కేటాయించడం జరిగిందని, జోనల్ క్రీడల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రి దనసరి సీతక్క,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రేగ కళ్యాణి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్,జిల్లా కలెక్టర్ దివాకర, జిల్లా ఎస్పీ శబరీష్,జిల్లా అధికారులను ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన ప్రత్యేకమైన భోజనం అందించడం జరుగుతుందని, అదేవిధంగా మంచి వసతులు కల్పించబడతాయన్నారు. మూడు రోజులపాటు మెడికల్ క్యాంపు సైతం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాకారం గురుకులం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా డిసిఓ గోల్కొండ బిక్షపతి,క్రీడల ఇంచార్జి పిడి వెంకటరెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ పిచ్చిరెడ్డి, అధ్యాపక బృందం ఆర్ వెంకటేశ్వర్లు,సురేష్ బాబు, ప్రభాకర్,శ్రీను,సుధాకర్, ఉపాధ్యాయులు యాదగిరి, రామచంద్రం,బ్రహ్మచారి,రజిని,మమత,సదయ్య,దయానంద్,ముఖేష్,పిఈటిలు చంద్రమౌళి,పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 9న జిఎంపిఎస్ 3వ జిల్లా మహాసభ జయప్రదం చేయండి

**గొల్లకురుమ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం**

**జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్**



**చెన్నారావుపేట నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో జిఎంపిఎస్ వరంగల్ జిల్లా మూడవ మహాసభల కరపత్రాలను ఆవిష్కరణ చేశారు, అనంతరంనిర్వహించినసమావేశంలోగొర్రెలు,మేకలపెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గొల్లకురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని,గొల్లకురు మల సమస్యల పరిష్కరణకై ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని ఆయన అన్నారు, ఎన్నికల్లో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, వృత్తి రీత్యా గొల్లకురుమలు మూగజీవాల మేపుటకు వెళ్ళినప్పుడు విష పురుగుల వల్ల, వివిధ రూపాల్లో చనిపోతున్నారని, చనిపోయిన గొర్రెల కాపరుల కుటుంబానికి పదిలక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు, ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను భర్తీ చేసి, మూగజీవాలకు ఎల్లవేళలా వైద్యం అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు, తదితర సమస్యల పరిష్కారానికి వరంగల్ జిల్లా మూడవ మహాసభలో చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారు వివరించారు, ఈ మహాసభ జయప్రదంకై గొల్లకురుమలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బోయిన నాగరాజు, జక్క రవి, కాసాని ఎర్రన్న, మల్లయ్య, కాసాని సుధాకర్, జక్క వెంకన్న, వడగండ్ల చిన్నరాజు, తోగరు కుమార్, రాజు కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లనీ సద్వినియోగం చేసుకోవాలి

**భూక్య గోపాల్ నాయక్**



**చెన్నారావుపేట నవంబర్ 5 (ప్రజా జ్యోతి):** చెనరావుపేట మండలం ఉప్పరపల్లి గ్రామంలో సీసీ రోడ్లనీ సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు ఉప్పర పెల్లి గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి సహకారంతో 20 లక్షలలి రూపాయలతో ఎస్సి సబ్ ప్లాన్ క్రింద మంజూరు అయిన సీసీ రోడ్ల నిర్మాణాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తోందని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెల్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు వట్టే తిరుపతి రెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఆవుల రాములు చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు కంది నారాయణ రెడ్డి యువ నాయకులు వట్టే శ్రీనివాస్ రెడ్డి కాసాని బాబు రహిమోద్దీన్ ప్రభాకర్ సారయ్య మోహన్ రెడ్డి సారయ్య కొమ్మాలు కట్టయ్య ఎల్లయ్య స్వామి గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# కాళేశ్వరంలో కార్తీక శోభ

## - త్రివేణి సంఘమంలో కార్తీక స్నానాలు -ఆలయంలో ప్రత్యేక పూజలు





**కాళేశ్వరం. నవంబర్ 5, ప్రజాజ్యోతి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి వారి ఆలయం కార్తీక పౌర్ణమిసందర్భంగా భక్తులతోకళకళలాడింది. బుధవారం కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని తెలంగాణా లోని వరంగల్, హైదరాబాద్. పరకాల, జనగామ, సిద్దిపేట, గోదావరిఖని, చెన్నూర్, పట్టణాల తో పాటు మహారాష్ట్ర, చత్తీస్గఢ్ ప్రాంతాల నుండి ఉదయం నుండే భక్తులు కాళేశ్వరానికి భారీగా తరలివచ్చారు.కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమ నదిలో పుణ్యస్నానాలు ఆచరించి గోదావరి తల్లికి భక్తులు దీపాలు వెలిగించి నదిలో వదిలారు. అనంతరం శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక అభిషేకపూజలు చేశారు. శుభానంద దేవి ఆలయంలో అర్చనపూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టు వద్ద ధాత్రి నారాయణ స్వామికి అత్యంత భక్తిశ్రద్ధలతో భక్తులు కార్తీక వత్తులను వెలిగించి వారి వారి భక్తిని చాటుకున్నారు.అనంతరం ఆలయ పూజారులకు వస్త్ర దానం, దీప దానాల ఇచ్చి ఆశీర్వాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం, వివిధ ప్రాంతాల నుంచితరలి వచ్చిన భక్తులకు పండ్ల పంపిణీ చేశారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయఅధికారులు తగుజాగ్రత్తలు తీసుకున్నారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆలయంలోటికెట్లు, స్వామివారి ప్రసాదాలపై 9లక్షల 45వేల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈఓ మహేష్ తెలిపారు.



# సోమనపల్లి గ్రామంలో దళిత కాలనీకి పది రోజులుగా మంచినీళ్లు రావడలేదు

## -పట్టించుకోని స్పెషల్ ఆఫీసర్.-సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్

**టేకుమట్ల నవంబర్ 5 ప్రజాజ్యోతి న్యూస్ :**
మండలంలోని సోమనపల్లి గ్రామపంచాయతీ దళిత కాలనీకి పది రోజులనుండిమంచి నీళ్లు రాక ఇబ్బంది పడుతున్నారు.బోరు నీళ్లు తాగుతే జ్వరాలు జలుబు దగ్గు వస్తున్నాయి.గ్రామ పంచాయితీ కార్యదర్శి కానీ స్పెషల్ ఆఫీసర్ గాని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. తక్షణమే వారిపై చర్య తీసుకొని మంచినీళ్లు అందించాలని డిమాండ్ చేస్తున్నాం దళిత కాలనీలో ఎలాంటి సమస్య ఉన్న అధికారులు కాలయాపన చేస్తున్నారు. పట్టించుకోవడం లేదు తక్షణమే సమస్యను పరిష్కరించాలని లేకపోతే ఆందోళన కార్యక్రమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మారపల్లి కొండయ్య, జీడి సమ్మయ్య, అంబాల సమ్మయ్య, జీడి సృజన రామ్ యాకూబ్,జీడి రాజు, అందాల రమతదితరులు పాల్గొన్నారు.



# రాయపర్తి రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తుల పూజలు



**రాయపర్తి నవంబర్ 5 ప్రజా జ్యోతి:**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని రుద్ర కోటేశ్వర స్వామి దేవాలయంలో బుధవారం కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని మహిళలు ప్రత్యేక పూజలు అభిషేకాల ను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ లు ఉదయం నుండి రాత్రి వరకు మండలంలోని గ్రామాలలోనిశివాలయాలలో అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని టెంకాయలను కొట్టి మంగళహారతులు ఇచ్చి ప్రత్యేక పూజలు చేసి దేవాలయాలనుసత్యనారాయణస్వామివ్రతాలనునిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి మత్తగజం పంచాక్షరి శర్మ మాట్లాడుతూ శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన మాసం కార్తీక మాసం అన్నారు. దక్షిణాయణంలో వచ్చే మాసం కార్తీక మాసంలో శివానుగ్రహం పొందాలంటే ప్రతి ఒక్కరు అత్యంత భక్తిశ్రద్ధలతో నియామ నిష్ఠలతో ఉపవాసాలు ఉండి నోములు వ్రతాలు చేసుకుంటారని వారి కుటుంబ సభ్యులు జిల్లా పాపలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆ భగవంతుని అనుగ్రహం తమపై ప్రసరింప చేయాలని కోరుకుంటారని అన్నారు. అలాగే సత్యదేవుని వ్రతాలను కూడా నిర్వహించుకుంటారని తెలిపారు. సందర్భంగా ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రత్యేక పూజలను అభిషేకలను నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేసినట్లు ఆయన తెలిపారు.

# కడవెండిలో నల్ల నరసింహులు వర్ధంతి కార్యక్రమం



**దేవరుప్పుల బుధవారం, 04 (ప్రజాజ్యోతి):-**
దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో నల్ల నర్సింహ్మలు 32 వర్ధంతి సభను మన ఆలోచన సాధన సమితి(మాస్) ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. మాస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కటకం నర్సింగ రావు హాజరై మాట్లాడుతూ.. నల్ల నర్సింహులు ఆలోచన విధానాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వారు చేసిన పోరాటాలను గుర్తు చేశారు. కార్యక్రమంలో నల్ల నర్సింహ్మలు వారసురాలు అరుణ, ప్రొఫెసర్లు పన్నీరు రమేష్, వడ్డానం శ్రీనివాస్, డాక్టర్ కల్నల్ మాచర్ల భిక్షపతి, కన్న పరుశరాములు, దొర్నం వెంకటేశ్వర్లు, దొడ్డి భిక్షపతి, బెల్లి సోమయ్య, కొత్తగట్టు మల్లన్న, కళాకారుడు ప్రభాకర్, పసురం వెంకటనారాయణ, బిట్ల రామచొక్కం, పెద్ది సోమయ్య, రవీందర్, మురళి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అడవి పందుల దాడిలో రైతు మృతి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
అడవి పందులు దాడి చేయగా రైతు మృతి చెందిన సంఘటన ములుగు జిల్లాలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ములుగు జిల్లా ములుగు మండలం దేవగిరి పట్నం గ్రామానికి చెందిన కుందూరు వెంకటేశ్వర రెడ్డి (65) అనే రైతు ఉదయం తన పంట పొలం వద్దకు వెళ్లి వరి పొలాన్ని పరిశీలిస్తుండగా ఒక్కసారిగా అడవి పందులు దాడి చేశాయి. ఈ దాడిలో రైతు వెంకటేశ్వర రెడ్డి తీవ్ర గాయాల పాలై పరిగెడుతూ ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ములుగు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పంచనామా చేసి పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కాగా మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ములుగు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# మృతురాలి కుటుంబానికి బియ్యం అందచేసిన కాంగ్రెస్ నాయకులు

**చెన్నారావుపేట నవంబర్5( ప్రజా జ్యోతి):**
చెన్నారావుపేట మండల పరిధిలోని పాత ముగ్దంపురం గ్రామానికి చెందిన మాదాసి గౌరమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మృతురాలి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం అందజేశారు.నిరంతరం అండగా ఉంటామని ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కార్యదర్శి పోలేపెల్లి బిక్షపతి,గ్రామ పార్టీ అధ్యక్షులు ననుమాస వీరాస్వామి,వర్కింగ్ ప్రెసిడెంట్ అలవాల శ్రీనివాస్,యూత్ అధ్యక్షులు గాండ్ల రాజేందర్, యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రమేష్,శంకేషి రంజిత్, మాదాసి పాల్సన్, మాదాసి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

